


మెడికల్ కౌన్సిలింగ్‌లో అప్రమత్తంగా ఉండాలి (మెయిన్‌లో)


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 08 జులై, 2024 | పేజీలు : 3




## క్రీడల్లోనూ రాణించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంట్ల అనంతరెడ్డి అన్నారు.ఈ నెల 12,13,14 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పుట్ బాల్ టోర్నమెంట్ కు పాల్గొనేందుకు జిల్లా స్థాయి క్రీడాకారులు ఎంపిక స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణకు అలవాటు పడడానికి క్రీడలు ఎంత దోహదపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలో కూడా తమ ప్రతిభ కనబరచాలని సూచించారు.కల్వకుర్తిలో జరిగే రాష్ట్ర పుట్ బాల్ టోర్నమెంట్లో జిల్లా క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి నల్లగొండ జిల్లాకు పేరు తీసుకువచ్చి జాతీయస్థాయికి ఎంపిక కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓరుగంటి శ్రీనివాస్, ఎస్ కె ఉసెన్, పిఈటి మట్టయ్య, కోచ్ ప్రశాంత్, బొడ్డుపల్లి సునీత, కర్ణాకర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## బియ్యం అక్రమ రవాణాపై విచారణ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్**

నల్లగొండ జిల్లా దామరచర్లలో దొరకిన రేషన్ బియ్యంపై జిల్లా పౌరసరఫరాలశాఖ మేనేజర్ రాములు ఆదివారం విచారణ జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్‌లోని పౌరసరఫరాల గోడౌన్స్‌ను తనిఖీ చేసినట్లు తెలిపారు. గోడౌన్స్ స్టాక్‌ను పరిశీలించి బియ్యం పంపిణీ, నిల్వలపై నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు అందచేయనున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ రేషన్ బియ్యం అక్రమ తరలింపుకు పాల్పడిన వారు విచారణలో బయటపడతారన్నారు. కార్యక్రమంలో డిటిఎస్ రాజశేఖర్ పాల్గొన్నారు.



## వివక్ష, వేధింపులపై ప్రక్షాళన : కెవిపిఎస్ డిమాండ్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీస్ శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండడంతోనే దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ గత 25రోజుల క్రితమే తాను ఎదుర్కొంటున్నవివక్ష, వేధింపులను జిల్లా ఎస్‌పికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఉన్నతాధికారులు స్పందించలేదన్నారు. సిఐ జితేందర్ రెడ్డి, కొందరు కానిస్టేబుల్‌లు వేధించిన తీరుతోనే మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాటని తెలిపారు. ఈ ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించి ఎస్ఐ శ్రీనివాస్ మృతిపై సిట్టింగ్‌జడ్జితో సమగ్ర విచారణ జరిపించి బాధ్యతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీస్ శాఖలో జరుగుతున్న కుల వివక్ష, వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసును పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్ రావు, జిల్లా నాయకులు సైదులు, సుధాకర్, నాగమణి, దుర్గారావు పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** క్రీడాకారులు క్రికెట్ క్రీడలో రాణించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్ 25 క్రికెట్ సెలక్షన్స్ కి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లోని క్రికెటర్ జాతీయ జట్టుకు సెలెక్ట్ కావడమే లక్ష్యంగా పెట్టుకొవాలనీ అందుకు తగిన విధంగా ప్రణాళిక బద్దంగా కార్యాచరణ రూపొందించుకోవలన్నారు. ఇప్పటికే నల్లగొండ క్రికెటర్ రంజీ ట్రోఫీలో కూడా ఆడుతున్నారని, ముమ్ముందు ఇంకా ఎక్కువ మంది ఆడాలని ఆకాంక్షించారు. క్రికెటర్ కి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్న అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అస్సోషియేషన్ సెక్రెటరీ సయ్యద్ అమీనొద్దిన్, సభ్యులు ఫాసిఉద్దిన్, నసీర్, ఉమేర్, అనిల్ రెడ్డి, కోచ్ సయ్యద్ షఫీయొద్దిన్, క్రికెటర్ లు పాల్గొన్నారు.

# సహాయంతో పాటు సంరక్షణకు సంసిద్ధత



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఆపదలో ఉన్న అమ్మాయికి డాక్టర్ ఇనుకుర్తి అనిల్‌కుమార్,కుమార్తె ఇనుకుర్తి హాసినీలు ఆదివారం ఆపన్నహస్తం అందించారు. పట్టణానికి చెందిన ఉదారి జ్యోత్స్నతల్లిదండ్రులను కోల్పోయి వృద్ధురాలైన నానమ్మ సంరక్షణలో ఉండగా విషయం తెలుసుకున్న డాక్టర్ ఇనుకుర్తి అనిల్‌కుమార్, కుమార్తె ఇనుకుర్తి హాసినీలు తమవంతుగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో జ్యోత్స్నకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అండగా ఉంటామన్నారు. ఎల్లవేళలా సహకరిస్తామన్నారు. డాక్టర్ ఇనుకుర్తి అనిల్‌కుమార్ మిత్రబృందం ద్వారా ఆర్థిక సహాయంతో పాటు సంరక్షణ బాధ్యతలను చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.ఆపదలో ఉన్న అమ్మాయికి ఆర్థిక సహాయం అందచేసి అండగా నిలిచిన తండ్రి,కుమార్తెను పలువురు అభినందించారు. కార్యక్రమంలో పిల్లలమర్రి శ్రీనివాసరావు,కోల నాగేశ్వరరావు, దేవరం వెంకట్‌రెడ్డి, ముశం సత్యనారాయణ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;**డాక్టర్ ఆలంపల్లి కిరణ్‌కుమార్ సుధారాణి దంపతులు వారి కుమారుడైన ఆలంపల్లి శ్రీరాజ్ తొమ్మిదవ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని జోగ్య తండా వద్ద గల సోలిడార్ తెలంగాణ బధిరుల పాఠశాల విద్యార్థులకు ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులు శ్రీరాజ్‌కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలంపల్లి ధనయ్య కరుణశ్రీ, వినోద్‌కుమార్, వెంటమ్మ, కవిత, రమ్య, విక్టోరియ, రంగారెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొర్ర నరేష్‌కు సన్మానం



**ప్రజాపక్షం/గుండాల:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలషాపురం ఎంపిటిసిగా గత ఐదు సంవత్సరాలుగా మండల ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి నేను ఉన్నానంటు సమాచారం ఇచ్చిన వెంటనే తనకు తోచిన సహాయ సహకారాలను అందించి ప్రజల మదిలో చిరస్మరణీయంగా నిలిచిన ఎంపిటిసి కొర్న నరేష్ ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని ముగించుకొని ఆదివారం పదవి కాలం పూర్తి కావడంతో గ్రామ యువత ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయనకు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. పదవిలో ఉన్నా లేకున్న ప్రతి ఒక్కరికి తనకు తోచిన సహాయ సహకారాలను ఎల్లప్పుడు అందజేస్తానని తెలిపారు.

## హైదరాబాద్‌కు తమ్ముళ్లు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఏపి సీఎం, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లోని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సమావేశంకు వస్తున్నందున నల్లగొండ జిల్లా కేంద్రం నుంచి తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. హైదరాబాద్‌కు వెళ్లినవారిలో నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జి యల్ వి యాదవ్ , పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, కూరెళ్ల విజయ్ కుమార్, ఎంకెఐ సిద్దిక్, గోగుల నాగరాజు, బక్కతోళ్ల ఇస్తారి, మహేశ్వరం గోపాల్, దాడి మధుసూదన్ రెడ్డి, భూతం వెంకటయ్య, తదితరులున్నారు.

## అన్ని వర్గాలకు సమాన విద్య అందించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దు చేసి అన్ని వర్గాలకు పిల్లలకు సమానమైన విద్య అందేలా పాలకులు చూడాలని పిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ప్రభుత్వ విద్యాను రక్షించాలని ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను కాషాయకరించి అంగట్లో సరకుగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ పూర్తిగా ప్రైవేట్ పరంచేలా వ్యవహరిస్తున్నారన్నారు. విద్య, ఉద్యోగాల కోసం కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ళలో పాలకులు వాటిని మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి, ఫీజుల నియంత్రణ చట్టాలు తీసుకవస్తామని చెప్తున్నారే తప్పా అమలు చేయడం లేదన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలతో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దు చేసి వాటిని ప్రభుత్వ ఆదినంలో తీసుకోని అందరికి సమానమైన విద్య అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, రాజేందర్, నవీన్, నాగరాజు, అజయ్, నితిన్ పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాటం సాగిస్తాం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఎస్‌సి ఎబిసిడి వర్గీకరణ సాధించే వరకు విశ్రమించకుండా గత 30 సంవత్సరాలుగా ఎంఆర్‌పిఎస్ ఉద్యమాలను కొనసాగిస్తుందని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు చింత విజయ్ బాబులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావం, మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం, సమాజహితమే ఎంఆర్‌పిఎస్ ఉద్యమ మర్గ్యం అన్నారు. పాలకుల కుట్రలను చేదిస్తూ, ఉద్యమ ద్రోహులను వెన్నుపోటును భరిస్తూ వర్గీకరణే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎం రవి, ఎర్ర వీరస్వామి మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, మారేపల్లి సావిత్రిప్రభాకర్ మాదిగ, బోడ శ్రీరాములు మాదిగ, దాసరి వంకన్న, రాజు, సతీష్, శంభయ్య, వెంకటేష్, మేడి కృష్ణ, చిన్ని, నవీన్ పాల్గొన్నారు.

## నిరంతరం పేదల సేవలకే అంకితం




**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** లయన్స్ క్లబ్ ఆఫ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఆదివారం టౌన్‌హాల్ నందు జరిగింది.కార్యక్రమానికి మల్టీపుల్ డైరక్టర్ మోటివేటర్ లయన్ గోలి అమరేందర్‌రెడ్డి,లయన్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ కెవి ప్రసాద్ పాల్గొని క్లబ్ అధ్యక్షుడిగా జి.రామస్వామి,ప్రధాన కార్యదర్శిగా గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారిగా షేక్ యూసూఫ్‌చే ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్స్‌క్లబ్ ప్రపంచవ్యాప్తంగా50వేల క్లబ్‌లు 214 దేశాలలో సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంధ సంస్థ అన్నారు. ప్రతి రోజు కోటానుకోట్ల రూపాయల విలువైన సేవలను ప్రపంచవ్యాప్తంగా పేదవారికి అందచేసేటటువంటి గొప్ప సేవా సంస్థ లైన్స్‌క్లబ్ అన్నారు. క్లబ్‌లో చేరే ప్రతిసభ్యుడుసేవాభావంతోపేదవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్‌పర్సన్ బట్టు మధు,చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కొప్పుల రంగారెడ్డి,సుందరి నాగయ్య, సుంకరి క్రాంతికుమార్,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తమిళనాడు బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్మ్‌స్ట్రాంగ్ దారుణహత్యను ఆ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి నిందితులను కఠినంగా శిక్షించాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టల దినేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఆర్మ్‌స్ట్రాంగ్‌ను కొందరు పదునైన ఆయుదాలతో నరికి చంపారని, స్టాలిన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని లేటన్లయితే ఉద్యమిస్తామన్నారు. ఎస్‌కె.గాలిబ్, సందీప్, కిరణ్ పాల్గొన్నారు.

## తల్లి పేరిట మొక్క నాటండి

**ప్రజాపక్షం/వేములపల్లి:**బిజెపి నాయకులు శ్యామప్రకాష్ ముఖర్జీ జయంతి సందర్భంగా శెట్టిపాలెం గ్రామంలో మొక్కలు నాటారు. బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ మాట్లాడుతూ శ్యామప్రకాష్‌ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రధాన నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ప్రతి బూతులో తమ తల్లి పేరు తో మొక్క నాటాలని, పర్యావరణ పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలనే పిలుపునిచ్చినదన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు ఈట మహేష్, అలకుంట్ల మహేష్ , బిజెవైఎం నాయకులు మేడి నవీన్, మోదల అశోక్, సతీష్, అక్షయ్ పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/మునుగోడు:**మునుగోడు మండల కేంద్రానికి చెందిన యాట సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి ఆదివారం సైదులు కుటుంబసభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పాల్వాయి వెంకట్ రెడ్డి, ఎంపిటిసి ఈద నిర్మల శరత్ బాబు, ఐతగోని విజయ్,దోటి కర్ణకర్, పందుల సురేష,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపాలిటి పరిధిలో గల నాగార్జున పాఠశాల 1994/1995 పదవతరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారంనిర్వహించారు. గురువులను శాలువాతో సన్మానించి అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులుసైదిరెడ్డి,సీతారాంరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,రామాంజనేయులు మాట్లాడుతూ అప్పట్లో బట్టీ విధానం లేకుండా చదువు చెప్పించడం ద్వారా చదువుకుని సమాజంలో మంచిపాత్ర పోషిస్తున్నారన్నారు.నాగార్జున పాఠశాలకు ఇప్పటికి మంచిపేరు ఉన్నదని, సమాజానికి, మనదేశానికి ఉపయోగపడేలా పెంచాలని,తల్లిదండ్రులను,గురువులను,సమాజంను గౌరవించాలన్నారు.

## కోళ్లబండి,కారు ఢీ.. ఒకరు మృతి

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** కోదాడ, జడ్చర్ల జాతీయ రహదారి అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. గుడిపల్లి పోలీసులు వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దవూర మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేబిల్లి అజయ్(20) తెప్పల మడుగు గ్రామానికి చెందిన ఐతబోయిన గిరి టాటా ఏసీ అయినా కోళ్ల బండిపై డ్రైవర్‌గ పని చేస్తున్నాడు.నాంపల్లి మండలం లోని కోళ్ల ఫారం వద్ద నుండి కోళ్లు తీసుకొని గుడిపల్లి మీదగా పీఏపల్లికి వస్తుండగా పెద్దవూర వైపు నుండి అతివేగంగా వస్తున్న కారు కోళ్ల బండిని ఢీకొంది. కోళ్ల బండి కింద పడి అజయ్ మృతి చెందాడు.గిరి అనే మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుని తండ్రి రమణయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వల్యతండాకు చెందిన కారు డ్రైవర్ దిరావత్ సైదులు పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై డి. నరసింహులు గౌడ్ తెలిపారు.మృతదేహాన్ని దేవరకొండ ఆసుపత్రికి చేర్చారు.

# ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం నిరంతర పోరాటం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ఎంఆర్పిఎస్ 30వ వార్షికోత్సవ వేడుకలను ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు అందుగుల తిరుపతయ్య ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఎంఆర్పిఎస్ నాయకులతో కలిసి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం తిరుపతయ్య మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం ఎంఆర్పి



ఎస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. ఎంఆర్పిఎస్ నాయకులు వస్కుల విజయ్, అందుగుల మహేష్, వస్కుల శ్రీకాంత్, అందుగుల నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/డిండి; మండల కేంద్రంలో ఆదివారం ఎంఆర్పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు జంతుక రేణయ్యమాదిగ, జిల్లా సినియర్ నాయకులు బొడ్డు శ్రీకాంత్‌లు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక సామాజిక ఉద్యమాలు చేస్తూ గుండె జబ్బులున్న పిల్లలకు ఉచితంగా ఆపరేషన్ చేయించాలనే ఉద్యమం, అన్ని వర్గాల ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకానికి దారితీసిందని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి వికలాంగులందరిని ప్రోగు చేసి ఉద్యమిస్తే వచ్చిన ఫలితమే వికలాంగుల పెన్షన్ పెరగడానికి దారితీసిందని గత 30 సంవత్సరాలుగా మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు సమాన పంపిణి జరగాలని చేస్తున్న పోరాటమే ఎంఆర్పిఎస్ ఉద్యమం అంతే కాకుండా ఎస్సి, ఎస్టీ వర్గాల ప్రజలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగితే సత్వరమేన్యాయం జరగా



లని చేసిన పోరాట ఫలితమే అన్ని జిల్లా కేంద్రాల్లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పడ్డాయని అన్నారు. ఈజెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా సినియర్ నాయకులు బొల్లే శైలేష్, కుమార్, నాగరాజు, కుమార్,లింగమయ్య,ఎంఎస్ఎఫ్‌నాయకులు కుమార్, హరీష్, జానీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/దేవరకొండ; ఎంఆర్పిఎస్ టిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలో నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్, రాష్ట్ర కార్యదర్శి పొట్ట మురళి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. అమరుల సాధన కోసం, వర్గీకరణ సాధించేంతవరకు విరామం ఎరుగని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాత కంబాలపల్లి మాజీ సర్పంచ్ మద్ది మదుగురవి, చందంపేట అధ్యక్షులు అందుగుల సైదులు, ఎంఆర్పిఎస్ సినియర్ నాయకులు నర్సింహా, పిఏపల్లి మండల అధ్యక్షులు వెంకటయ్య, నేరేడు






గొమ్ము అధ్యక్షులు మల్లయ్య, మహేందర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/మర్రిగూడః ఎంఆర్పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాదిగ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ ఉద్యమం మంద కృష్ణ మాదిగ పోరాటం తో మాదిగలకు ఆత్మగౌరవం, హక్కులు సాధించారన్నారు. అలాగే వికలాంగులకు, వృద్దులకు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి హక్కున చేర్చుకున్న ఏకైక ఉద్యమం ఎంఆర్పిఎస్ అని అన్నారు అదేవిధంగా మంద కృష్ణ మాదిగ ఉద్యమం వలన



సాధించిన విజయాలు ఈ తెలుగు నేలపై,దేశ చరిత్రలో చిరస్తాయిగా నిలిచిపోతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు యాచారం శివకుమార్ మాదిగ,జిల్లా రమేష్, యంజాల యాదగిరి,దామెర సంజీవ, జె. మహేష్, ఎలుక జంగయ్య, జిల్లా మహేష్,నాగిళ్ళ శివ,లపంగి శివ,జిల్లా చంటి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ ః మాదిగల ఎస్సి వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా ఎంఆర్పిఎస్ ముప్పై ఏళ్లుగా అలుపెరుగని పోరాటాలు చేస్తుందని, వర్గీకరణ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో త్వరలోనే జరుగబోతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అన్నారు. మాదిగల అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటం పురుడు పోసుకున్న రోజు జులై 7 మాదిగల ఆరాధ్య దైవం మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఎంఆర్పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలను పట్టణంలోని గొల్లగూడ రైల్వేస్టేషన్ రోడ్డు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అట్టడుగు కులాలకు రాజ్యాంగ ఫలాలు అందాలని రిజర్వేషన్లు పొందుపరచడం జరిగింది. అందులో భాగంగానే ఎస్‌సి రిజర్వేషన్లు ఎస్‌సిలలో ఉన్నటువంటి అన్ని ఉపకులాలకు వారి జనాభా దామాషా ప్రకారం అందాలని మందకృష్ణ మాదిగ 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామంలో దండోరా ఉద్యమాన్ని స్థాపించడం జరిగిందని అన్నారు. ఉద్యమం స్థాపించిన అతి తక్కువ కాలంలోనే రిజర్వేషన్ల వర్గీకరణ సాధించడం జరిగింది. ఈ వర్గీకరణ నాలుగు సంవత్సరాలు అమలుకాలంలో దాదాపుగా మాదిగలు 22 వేల ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు మామిడి సైదన్న, విహెచ్‌పిఎస్ జిల్లా ఇన్చార్జి పెరిక శ్రీనివాస్, లంకపల్లి నగేష్ , మాసార వెంకన్న, ఏడుకొండలు, కొరపాటి కమలమ్మ, భూషిపాక రణవీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/మునగాలః మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ఎంఆర్పిఎస్,మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్యమాదిగలు ఎంఆర్పిఎస్ జెండాను ఎగురవేసి మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా వారు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిడమర్తి సైదులు,కొత్తపల్లి అంజయ్య,పేరెల్లి బాబు,లంజపల్లి శ్రీనివాస్,గుడిపాటి కనకయ్య,గద్దల అశోక్, మొలుగూరి వెంకటేశ్వర్లు, పాతకోట్ల విక్రమ్, గుడిపాటి కనకయ్య, కెవిఆర్, మొలుగూరి రమేష్ మాదిగలు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/చింతలపాలెంఃమండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలోఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు. పలువురు ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ స్థాపించి నేటికి 30 సంవత్సరాలుఅయిన సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో సమాజంలో గుర్తింపు ఉందని అది మాదిగలకు, ఉపకులాలకు దక్కిందన్నారు. విహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు చిలక నాగేశ్వరరావు, చింతిర్యాల సురేందర్,జిల్లా నాయకులు చిలక యేసు, మండల ఉపాధ్యక్షుడు చింతిరాల రామారావు, చింతిరాల గోపి, చింతిరాల పిచ్చయ్య, గోపి, సోమయ్య, శ్యామ్, ప్రభాకర్, విజయ్ పాల్గొన్నారు.



## సక్రమంగా బియ్యం ఇవ్వాలి



ప్రజాపక్షం/మునుగోడుః రేషన్ లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండలంలోని నూతనంగా ఏర్పడిన నూతన రేషన్ దుకాణాలను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ సమయపాలన పాటిస్తూ, రేషన్ సరుకులు అందరూ తీసుకునే విధంగా చూడాలని తెలియజేశారు. మరో ఆరు నెలల తర్వాత ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇచ్చే విధంగా కృషి చేస్తుందని తెలియజేశారు. అనంతరం నూతన డీలర్లు కుంభం శ్రీనివాస్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భవనపల్లి సైదులు, మాజీ ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, మేకల మల్లయ్య,సాగర్లో లింగస్వామి, మాదగోని రాజేష్,పందుల భాస్కర్, పొలాగోని ప్రకాష్,జంగిలి నాగరాజు, జిట్టాగోని సైదులు,రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు ఉడుత సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెడ్‌పిటిసికి సన్మానం



ప్రజాపక్షం/మర్రిగూడః మర్రిగూడ మండల జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి జెడ్‌పిటిసి పదవీ విరమణ చేసిన సందర్భంగా హైదరాబాదులోని జెడ్‌పిటిసి నివాసంలో ఖుదాబక్ష్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్ నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మ, గిరీష్, పందుల పాండు గౌడ్, వార్డ్ మెంబర్లు జావీద్ , లక్ష్మణ్ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు.

## మానవత్వం చాటిన లిటిల్ సోల్జర్స్




ప్రజాపక్షం/శాలిగౌరారంః శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన దానబోయిన శేఖర్ అస్వస్థతకు గురవడంతో నల్లగొండ రివర్స్ హాస్పిటల్ లో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు డబ్బుల్లేక బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి ఆదివారం నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు హాస్పిటల్ వెళ్లి శేఖర్ భార్య అరుణకు 20వేల 2 వందల రూపాయల సహాయం అందించారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్, పొట్టబత్తుల మధు, డిజె శ్రీను, పామనగుండ్ల ఉపేందర్, దోరేపల్లి అనిల్, పోలేగని రాజు పాల్గొన్నారు.

## గిరిజనజాతి ఐక్యతను చాటుదాం

ప్రజాపక్షం/అనంతగిరిః బంజార గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే శీత్లాదేవి పండుగను వేర్వేరు తేదీల్లో కాకుండా గిరిజనులందరం ఈ నెల 9న మంగళవారం రోజున జరుపుకుని గిరిజనజాతి ఐక్యతను చాటుదామని లంబాడీల ఐక్యవేదిక సభ్యుడు గుగులోత్ నరేష్‌నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం, ప్రేమించడం,గిరిజనుల ప్రత్యేకతని,గిరిజనుల కట్టుబొట్టు,వేషధారణ,ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రమైనవిఅన్నారు. పశువులను అలంకరించడం గిరిజనజాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుందన్నారు.ఏడుగురు అమ్మవార్లు కాళికమాత,తులజభవాని,మేరమ్మయాడి,సీతమ్మశమాత, మంత్రాల్మాత, హింగ్లాజ్మాత, ద్వాల్ అంగల్ యాడీలను కొలువు దీర్చి పంట పైర్లు,పశుసంపద బాగుండాలని ఆషాడమాసం శుక్లపక్షం మొదటి, రెండవ మంగళవారం గిరిజనజాతి శోభ ఉట్టిపడేలా శీత్లా పండుగను ఆనవాయితీగా వస్తుందని ఆయన తెలిపారు.